www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | మంగళ వారం, 11 అక్టోబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృథ్విరాజు | సంపుటి - 07, సంచిక-166 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## నేడు సొంతూరులో ములాయం అంత్యక్రియలు

హాజరవుతున్న సిఎం కెసిఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** సీఎం కేసీఆర్ మంగళవారం ఉత్తరప్రదేశ్ వెళ్లనున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించనున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ సోమవారం ఉదయం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన అంత్యక్రియలు అక్టోబర్ 11న ఆయన స్వగ్రామం సాయ్‌ఫాయ్‌లో నిర్వహించనున్నారు. ములాయం మృతి పట్ల సీఎం కేసీఆర్ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం.. తన జీవితకాలం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారని కొనియాడారు. 3లో

## గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో పలు మార్పులు

15 నిముషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లు క్లోజ్

బూట్లు వేసుకుని వస్తే అనుమతించేది లేదు




**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ మార్పులు చేసింది. పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందుగానే పరీక్ష కేంద్రం గేటు మూసివేసి, అభ్యర్థుల్ని అనుమతించబోమని వెల్లడించింది. 3లో

## నేటి నుంచి హైదరాబాద్‌లో శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు

ఎన్టీఆర్ స్టేడియం వేదికగా ఉత్సవాల నిర్వహణ

భారీగా ఏర్పాట్లు చేసిన టిటిడి అధికారులు



**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** నేటినుంచి హైదరాబాద్‌లో శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు జరగనున్నాయి. అక్టోబరు 11 నుంచి 15 వ తేదీ వరకు లక్షలాది మందికి శ్రీవారి సేవలు, ఉత్సవాలు దర్శించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి జరిగే నిత్య, వార సేవలు, ఉత్సవాలను చూసే అవకాశం దక్కని లక్షలాది మంది భక్తులకు శ్రీ 3లో

## చర్లగూడెం భూ నిర్వాసితులకు మద్దతు

దీక్షా శిబిరం సందర్శించిన బండి సంజయ్



**నల్గొండ, అక్టోబర్ 10 (సమ సమాజం):** చర్లగూడెం భూ నిర్వాసితులకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ మద్దతు ప్రకటించారు. వారి సమస్యలపై పోరాడుతానని 2లో

## ఆర్థికశాస్త్రంలో ముగ్గురు అమెరికన్లకు నోబెల్

బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలపై పరిశోధనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (సమ సమాజం):** బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలపై చేసిన పరిశోధనలకు ఆర్థికశాస్త్ర నోబెల్ వరించింది. అమెరికాకు చెందిన ముగ్గురు ఆర్థికవేత్తలకు నోబెల్ అవార్డు ప్రకటిస్తున్నట్లు కమిటీ తెలిపింది. అమెరికాకు చెందిన ముగ్గురు ఆర్థికవేత్తలను ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి ఎంపిక చేశారు. 'బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలు' అనే అంశంపై అధ్యయనానికిగానూ బెన్ ఎస్. బెర్నాంకే, డగ్లస్ డబ్లు. డైమండ్, ఫిలిప్ హెచ్.డైబ్విగ్ లకు నోబెల్ ప్రైజ్ ను ప్రకటించారు. ఈ విషయాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధికారికంగా వెల్లడించింది. ఆర్థిక రంగ నిపుణులకు ప్రదానం చేసే నోబెల్ ప్రైజ్ పూర్తి 2లో

## జిల్లాలో వివాదాస్పదంగా దళితబంధు

ఆందోళనలకు దిగిన విపక్షనేతలు



**నిర్మల్, అక్టోబర్ 10 (సమ సమాజం):** జిల్లాలో దళిత బంధు తామే ఇస్తున్నామంటూ అధికార పార్టీ నేతలు ప్రచారం చేసుకుంటుండగా ఈ పథకం కింద ఎంపిక కాని వారి అసంతృప్తిని ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తమకు అనుకూలంగా మలుచుకుంటూ ఆందోళనకు దిగుతున్నారు. ఇటీవల దళితులను ఉద్దేశించి మంత్రి ఇంద్రకరణ్రెడ్డి చేసిన వ్యాఖ్యలతో పాటు ఈ పథకం కింద ఎంపిక కాని వారిని ఒకే చోటకి చేర్చి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికార టిఆర్ఎస్ పార్టీని లక్ష్యంగా 3లో

## ఆ 18వేల కోట్లు మునుగోడుకు ఇవ్వండి

ఉప ఎన్నిక బరిలో నుంచి తప్పుకుంటాం



➤మోడీ,అమిత్ షాలకు మంత్రి జగదీశ్ రెడ్డి సవాల్

➤అట్టహాసంగా లెఫ్ట్ నేతలతో కలసి కూసుకుంట్ల నామినేషన్

**నల్లగొండ, అక్టోబర్ 10 (సమ సమాజం):** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రధాని మోదీ, అమిత్ షా ఇచ్చిన రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టులపై జగదీశ్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మోదీ, అమిత్ షాలకు ఛాలెంజ్ చేస్తున్నాను. రాజ గోపాల్ రెడ్డికి అప్పనంగా కట్టబెట్టిన రూ. 18 వేల కోట్లు మునుగోడు, నల్లగొండ నియోజక వర్గాల అభివృద్ధికి ఇవ్వండి.. ఉప ఎన్నికల బరి నుంచి తప్పుకుంటామని జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రాధేయపడైనా ఒప్పిస్తామని చెప్పారు. మునుగోడులో అధికార పార్టీ టీఆర్ఎస్ సైతం దూకుడు పెంచింది. ఆ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.. సోమవారం మధ్యాహ్నం నామినేషన్ వేశారు. మంత్రి జగదీశ్ రెడ్డి,వామపక్ష 3లో

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఇడి దూకుడు



హైదరాబాద్‌కు చెందిన అభిషేక్‌రావు అరెస్ట్ 3లో

## దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో రైళ్ల రద్దు

మెయింటెనెన్స్ కారణాలతో 163 రైళ్ల రద్దు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (సమ సమాజం):** భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా భారీసంఖ్యలో రైళ్లను రద్దుచేసింది. మెయింటేనెన్స్, మౌలికవసతుల పనులను సాకుగా చూపుతూ మొత్తం 163 రైళ్లను రద్దు చేసింది. ఇందులో 115 రైళ్లను పూర్తిగా రద్దుచేస్తున్నామని, మరో 48 సర్వీసులను పాక్షికంగా రద్దు చేస్తున్నామని ప్రకటించింది. ఇది సోమవారం (అక్టోబర్ 10) ఒక్కరోజు మాత్రమేనని, తదుపరి 3లో

## ఎంపి పర్వేశ్ సాహిబ్ విద్వేష ప్రసంగం



మండిపడ్డ అసదుద్దీన్ ఓవైసీ

**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** ఢిల్లీ బీజేపీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ విద్వేష ప్రసంగంపై ఏఐఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ముస్లింలను బహిష్కరించాలంటూ బీజేపీ ఎంపీలు ప్రమాణం చేయిస్తున్నారని విమర్శించారు. 'దేశ రాజధానిలో జరిగిన బహిరంగ సభలో ముస్లింలను బహిష్కరిస్తామని బీజేపీ-ఆర్ఎస్ఎస్ ఎంపీలు ప్రమాణం చేస్తున్నారు. ఇది ముస్లింలలో భయం పుట్టిస్తోంది. అధికారంలో ఉన్న ఒక ఎంపీ దేశ రాజధానిలోనే ఇలా 2లో

## తెలంగాణ ఆత్మగౌరవం మంటగలిపిన కెసిఆర్

మునుగోడులో బిజెపిని గెలిపించి బుద్ధి చెప్పాలి

కేంద్రమంత్రికిషన్ రెడ్డి విమర్శలు



**మునుగోడు, అక్టోబర్ 10 (సమ సమాజం):** భాజపా అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆ పార్టీ నేతలు సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మంటలో కలిపివేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ పదాన్ని తొలిగించారని వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికతో తెరాస దోపిడీ దుకాణం బంద్ అవుతుందని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. మునుగోడు ఉపఎన్నికలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భారీ 3లో

## ఉక్రెయిన్‌పై విరుచుకు పడ్డ రష్యా

వంతెన కూల్చివేయడంతో దాడులు ముమ్మరం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (సమ సమాజం):** రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. యుద్ధం మొదలై నేటికి 229 రోజులు. క్రిమియాకు దారితీసే వంతెనను 2లో

## నామినేషన్ వేసిన రాజగోపాల్ రెడ్డి



- భారీగా తరలి వచ్చిన బిజెపిశ్రేణులు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, తరుణ్‌చుగ్ హాజరు

**నల్గొండ, అక్టోబర్ 10 (సమ సమాజం):** భారీ ర్యాలీతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్,తరుణ్ చుగ్ వెంటరాగా బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చారు. మునుగోడు ఉప ఎన్నికతో కేసీఆర్ పతనం ఖాయమని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం చండూరులో మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ దాఖలు చేసిన తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. మునుగోడు అభివృద్ధిని కేసీఆర్ అడ్డుకున్నారని విమర్శించారు. ఎన్నిసార్లు ఇక్కడి సమస్యలను 3లో

## మునుగోడులో మద్యంతో మభ్యపెడుతున్న మల్లారెడ్డి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ఆరోపణ



3లో

**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** మునుగోడు ఉప ఎన్నికనేపథ్యంలో మంత్రి మల్లారెడ్డి మద్యంతో కార్యకర్తలను

## మారేడ్‌పల్లి సీఐ నాగేశ్వర్‌రావుపై చర్యలు

క్రిమినల్ కేసులు నమోదు చేసిన పోలీసులు 3లో

## విఆర్ఎల ఆందోళన ఉధృతం

78వరోజుకు చేరుకున్న ఆందోళనలు

**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏల ఆందోళన కొనసాగుతోంది. సోమవారం 78వ రోజు సందర్భంగా తహసీల్దార్ ఆఫీసులకు తాళాలు వేసి నిరసనలు తెలియజేశారు. పే స్కేల్, వారసత్వ ఉద్యోగాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల మంది వీఆర్ఏలు నిరసనల్లో పాల్గొంటున్నారు. తమ ఉద్యోగాలు 3లో

## సంపాదకీయం

# ప్రజలు మారితేనే పాలన మారుతుంది !

దేశంలో రాజకీయాల తీరు మారడం లేదు. ఉచిత పథకాలు, ఓట్ల కోసం డబ్బుల పందేరం వంటి చర్యలతో అధికారమే లక్ష్యంగా చేస్తున్న కుటిల యత్నాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవు. ప్రజలు కూడా ఉచిత పథకాలతో సంతృప్తి చెందడం వల్ల నష్టపోయేది వారు. ఇటీవల ఉచిత పథకాలకు ఆర్థికంగా అమలు చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ఎన్నికల సంఘం పార్టీలను కోరుతూ లేక రాయడం.. ఉచితాలతో ప్రజలే నష్టపోతారని ఆర్‌బిఐలోని ఓ ఉన్నతాధికారి చెప్పడం చూస్తుంటే ప్రజలు చైతన్యం కావాల్సి ఉంది. ప్రజలు సచ్ఛీల రాజకీయాలను కోరుకుంటున్నా..వారిని ఉచితాలతో మభ్యపెట్టి దేశాన్ని వెనక్కి నెడుతున్నారు. గెలుపు కోసం ఎంతకైనా తెగించడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా మునుగోడు ఉప ఎన్నికలో ప్రజలు కూడా పెద్దగా ఎవరు గెలుస్తారు..ఎవరిని గెలిపించాలన్న ధోరణిలో లేరు. ఎవరు ఎంత డబ్బులు ఇస్తారా అన్నది మాత్రమే చూస్తున్నారు. ఓట్ల కోసం ఇక్కడ చేస్తున్న కసరత్తు అంతాఇంతా కాదు. ఓ రకంగా అతి ఖరీదైన ఎన్నికగా ఇది నిలిచిపోగలదు. అయితే తాయిలాలు ఎందుకు ఇస్తున్నారో ప్రజలు తెలుసుకోవాలి. నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారా లేదా తెలుసుకోవాలి. అలా కాకుండా గుడ్డిగా డబ్బులకు, మద్యానికి, హామీలకు లొంగించితే మునిగేది ప్రజలే అన్నది కూడా గుర్తించాలి. ఉచిత పథకాలను సంక్షేమంగా చెప్పుకుంటున్న నాయకులు ప్రజల అభివృద్ధిని కాంక్షించడం లేదు. ఉచితాలు, సంక్షేమాలు, అభివృద్ధి తదితర పథకాలపై విస్తృతమైన చర్చ సాగాలి. ఎక్కడో ఒక దగ్గర విభజన రేఖ గీయాలి. ఢిల్లీలో కొత్తగా ప్రయోగాలు చేయడానికి ఏమీ లేకున్నా సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారు. దాని ప్రభావం పంజాబ్‌పై పడింది. సాగుచట్టాలపై మొండి వైఖరి కారణంగా పంజాబ్‌లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకుందనే చెప్పాలి. అయితే పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ఆదాయాన్ని పాలకులు సంక్షేమం పేరిట అప్పనంగా నగదు బదిలీలు, ఉచిత పంపిణీ పథకాలతో ప్రజలను ఓట్ల యంత్రాలుగా మారుస్తు న్నారు. ఈ విషయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల తో పాటు ఢిల్లీ ముందంజలో ఉంది. తాత్కాలికంగా ఇది మంచి ఫలితమే ఇచ్చినా అభివృద్ధికి నిరోధకంగా తయారవుతుందని గుర్తించాలి. బతకడానికి అవకాశాలు రావాలని ఆశిస్తున్నారు. ప్రజలకు కావాల్సింది సమస్యలను పరిష్కరించడం.. శాంతిభద్రతలను పరిరక్షించ డం..అవినీతికి దూరంగా ఉండడం ముఖ్యం. బిజెపి వరుస విజయాల వెనక ఈ మూడు విషయాల్లో నిరంతర ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రజలు విజ్ఞులు అయినా.. రాజకీయ నేతలను మించి ఆలోచన చేయగలిగినా..ఎన్నికలు వచ్చే సరికి తాయిలాలు లొంగిపోతున్నారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా అన్నాహజారే స్ఫూర్తితో అవినీతికి వ్యతిరేకంగానే రాజకీయాల్లోకి వచ్చారు. ఇకపోతే యూపిలో యోగి ఆదిత్యనాథ్ రాకుముందు ఉన్న యూపికి..నేటి యూపికి భారీ తేడాను గమనించ వచ్చు. ఎస్పీ కాలంలో అక్కడ గూండారాజ్యం కొనసాగింది. ములాయం సిఎంగా ఉన్నప్పుడు, అఖిలేశ్ యాదవ్ సిఎం అయిన తరవాత కూడా ఇదే కొనసాగింది. గుండాలు తమ ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాన్ని ఏలారు. యువకుడు, బాగా చదువుకున్న అఖిలేశ్ యూపిని చక్కదిద్దుతారని ప్రజలు ఊహించారు. కానీ ములాయం పాలనలో ఉన్న గూండారాజ్యమే కొనసాగింది. ఈ క్రమంలో ప్రధానంగా యూపిలో పాలనపై దృష్టి పెట్టిన యోగి గూండాలను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు నిర్భయంగా తమ పనులు చేసుకునే విధంగా పాలనను తీర్చి దిద్దారు. రేపులు, దందాలు చేసే వారిని అణచివేశారు. ఈ క్రమంలోనే ప్రజలు మరోమారు యోగికి పట్టం కట్టారని తెలుసుకోవాలి. పాలకులు మంచిపాలన ఎలా ఇవ్వాలన్నది మరచి మరచి ఇప్పుడు ప్రశాంత్ కిశోర్ లాంటి వారిపై ఆధారపడి గెలుపు ఎలా అనే సూత్రాన్ని పాటించాలనుకుంటున్నారు. నిజానికి ప్రజలకు కావాల్సింది ఇది కాదు. వారికి ప్రశాంత జీవనం, బతకడానికి అవకాశాలు కావాలి. ఇవేవీ ప్రశాంత్ కిశోర్ ప్రణాళికలు ఉండవు. ఆయన తన వ్యూహాన్ని అమ్ముకోవడానికి రాజకీయ పార్టీలను ఆశ్రయి స్తుంటారు. ప్రజలను ప్రేమతో గెలవాల్సిన పాలకులు ఎదుటి వారిని శత్రువులుగా చూస్తున్నారు. సవాళ్లు విసురు తున్నారు. అభివృద్ధి, పాలన తదితర అంశాలనే ప్రధానంగా దృష్టి సారించకుంటే దేశం అధోగతి కాగలదు. ఆమ్ ఆద్మీ నేత అరవింద్ కేజ్రీవాల్ కూడా మెరుగైన పాలననే ప్రధానంగా ప్రచారం చేసినా ..ఆయన కూడా ఇప్పుడు ప్రజలకు తాయిలాలు ఇచ్చే ఆలోచనలతో పార్టీని ముందుకు తీసుకుని వెళుతున్నారు. ప్రతి ఎన్నికల్లో గెలుపోటములు సహజమే అయినా గెలిచిన వారి ప్రత్యేకతను మాత్రమే చర్చించాలి. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడంతో ఇప్పుడు ఆయన దృష్టి గుజరాత్‌పై పడింది. విస్తరణ కాంక్షలో పార్టీలో ప్రజలకు తాయిలాలనే నమ్ముకుంటున్నారు. ఇందుకు కేజ్రీవాల్ భిన్నం కాదని నిరూపించు కుంటున్నారు. పార్టీలు ఏవైనా ప్రజలు ఉచితాలకు దూరంగా ఉండాలి. ఓట్లను అమ్ముకోకుండా ఉండాలి. పార్టీల అధికారం కోసం తాము బలవుతున్నామని గుర్తించాలి. లేకుంటే దేశం అధోగతి పాలుకాక తప్పదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో శృతిమించుతున్న తాయిలాలపై పోరాడాలి. డబ్బుల పందేరాన్ని వ్యతిరేకించాలి. పన్నులు కట్టిన డబ్బులతో పందేరాలను నిలదీయాలి. అప్పుడే అభివృద్ధి అన్నది సాగుతుంది. లేకుండా గతుకుల రోడ్లు తప్పవు. అభివృద్ధి కనిపించదు. ప్రజలు మారితేనే రాజకీయాలు మారుతాయి. లేకుంటే మరో 75 ఏళ్లు అయినా పాలకులు మనపై స్వారీ చేస్తారని గుర్తించాలి.

**పృద్విరాజ్ గోసుకొండ**
ఎడిటర్

# యూపి మాజీ సిఎం ములాయం మృతి

### అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస

### ములాయం మృతికి ప్రధాని మోడీ, కెసిఆర్, కెటిఆర్ సంతాపం



**లక్నో, అక్టోబర్ 10 (సమ సమాజం):** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ (82) కన్నుమూశారు. గతకొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. వారం రోజులుగా ఆయనను ఐసీయూలో ఉంచి, చికిత్స అందిస్తున్నారు. ములాయం మరణవార్తను ఆయన తనయుడు అఖిలేశ్ యాదవ్ ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ములాయం మూడుసార్లు పని చేశారు. అలాగే కేంద్రంలో రక్షణ మంత్రిగానూ సేవలందించారు. 1967లో యూపీ శాసనసభకు తొలిసారిగా ఎన్నికయ్యారు. 1939, నవంబర్ 22న ఆయన జన్మనించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేతగా దేశ రాజకీయాలపై చెరగని ముద్రవేశారు. రాం మనోహర్ లోహియా వంటి మహానేతల మార్గ దర్శకత్వంలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న ఆయన.. ఉత్తరప్రదేశ్ ప్రజలు 'నేతాజీ' అని పిలుచుకునేంత ఖ్యాతిని ఆర్జించారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగారు. సుదీర్ఘకాలం పాటు యూపీకి సీఎంగా సేవలందించారు. అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో 19 నెలల పాటు జైలుజీవితాన్ని అనుభవించారు. రాజకీయ జీవితంలో పదిసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా గెలుపొందారు. 1977లో తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1980లో యూపీలోని లోక్‌దళ్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1992లో సమాజ్‌వాదీ పార్టీని స్థాపించారు. 1989లో తొలిసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. 1993లో రెండోసారి, 2003లో మరోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. 1996లో మొయిన్‌పురి నుంచి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై.. యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా పనిచేశారు. ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎంపీ ములాయం సింగ్ యాదవ్ అకాలమరణం పట్ల ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ములాయం మరణం పట్ల ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. తాము ముఖ్యమంత్రులుగా పనిచేసిన సమయంలో అనేక సార్లు ములాయం, తాను సంభాషించుకున్నామని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. తమ ఇద్దరి మధ్య సన్నిహిత సహవాసం కొనసాగిందన్నారు. తాను ఎల్లప్పుడూ ఆయన అభిప్రాయాలను వినడానికి ఆసక్తి కనబర్చినట్లు చెప్పారు. ములాయం మరణం తనను బాధిస్తోందన్నారు. ఆయన కుటుంబానికి, లక్షలాది మంది మద్దతుదారులకు ప్రధాని సానుభూతి తెలిపారు. ఓం శాంతి అని ట్వీట్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, యూపీ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం తన జీవితకాలం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారని కొనియాడారు. ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాజ్ నారాయణ్ వంటి గొప్ప నేతల స్ఫూర్తితో ములాయం సింగ్ యాదవ్ రాజకీయాల్లోకి వచ్చారని సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. యూపీ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల మంత్రి కేటీఆర్ సంతాపం తెలియజేశారు. ఆయన మృతితో భారత రాజకీయాల్లో ఒక శకం ముగిసింది అన్నారు. ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సమాజ్‌వాదీ పార్టీ నాయకులు, విధేయులందరికీ బలం చేకూర్చాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# కొత్త అధ్యక్షుడిని నియమించుకుంటే మారేనా?

### స్వయంకృతంతో కాంగ్రెస్‌లో నిస్తేజం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (సమ సమాజం):** జాతీయ కాంగ్రెస్ పార్టీకి మల్లిఖార్జున ఖర్గే ఏమేరకు సాయం చేస్తాడో ఏమో కానీ కాంగ్రెస్ మాత్రం తిరుగులేని పతనాన్ని లిఖించుకుంది. కాంగ్రెస్ అవలంబించిన అన్ని అవలక్షణాలను కారణంగా అన్ని ఎదురుదెబ్బలనే తింటోంది. ఇప్పుడు కొత్తగా అధ్యక్షుడిని గాంధీయేతర వ్యక్తిని నియమించుకున్నా ఒరిగే ఫలితం శూన్యం. తాజా రాజకీయాల్లో కాంగ్రెస్ పూర్తిగా నిర్వీర్యం అవుతోంది. ఇటీవలి ఎన్నికల ఫలితాలతో దేశంలోనే కాంగ్రెస్ ఒక అప్రధాన రాజకీయ శక్తిగా మిగిలిపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు ప్రియాంకా గాంధీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇందుకు కారణాలను వారే విమర్శ చేసుకోవాలి. ప్రియాంక ప్రచారానికి మీడియాలో విశేష ప్రచారం లభించింది. ఆమె ప్రతి పర్యటనకు, పత్రికాగోష్ఠికి అమిత ప్రాధాన్యమిచ్చింది. ప్రియాంక నేతృత్వంలో యూపీలో కాంగ్రెస్ ఒక కీలక రాజకీయ శక్తిగా ఆవిర్భవించనున్నదని కొన్ని మీడియా సంస్థలు ఊదరగొట్టాయి. అంతిమంగా కాంగ్రెస్‌కు ప్రియాంక సాధించిన సీట్లు 2 మాత్రమే. అంటే ఇక యూపిలో కాంగ్రెస్ ప్రస్థానం ముగగిసినట్లే. ఓ రకంగా చెప్పాలంటే యూపీలో కాంగ్రెస్ పునరుజ్జీవానికి ప్రియాంక మంచి ప్రయత్నమే చేసినా ప్రజలను ఆకట్టుకోలేక పోయారు. అంటే ప్రజలు నమ్మగలిగేలా వారి ప్రయ త్నాలు లేవనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలో ఉన్న పంజాబ్‌లో పార్టీ మళ్లీ అధికారానికి దూరం కావడానికి కూడా పాలనాపరమైన లోపాలుగానే గుర్తించాలి. సిద్దూలాంటి వారిని ప్రోత్సహించడం వల్ల పాలనలో ముఖ్యమంత్రులు పూర్తిగా విఫలం అయ్యారు. ముఖ్యమంత్రి పదవి నుంచి అమరీందర్‌ను తొలగించి ఎవరికీ పెద్దగా తెలియని చరణ్‌జిత్ సింగ్ చన్నీని నియమించడం, దళితుడని ప్రచారం చేయడం వల్ల కలిగే లాభం లేదని ఫలితాలు నిరూపించాయి. నవజోత్ సింగ్ సిద్దూకు అమిత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాహుల్ గాంధీ స్వయంగా కాంగ్రెస్ ఓటమిని కొని తెచ్చుకున్నారు. పదేళ్ల యూపిఎ పాలనలో మన్మోహన్‌ను కీలుబొమ్మ ప్రధానిగా పెట్టుకున్న సోనియా,రాహుల్‌లు అవినీతిలో మునిగి తేలారు. గత పదేళ్ల యూపిఎ పాలనతో పోలిస్తే మోడీ 8 ఏళ్ల పాలన వెయ్యి రెట్లు మెరుగు. గతంలో తమ పాలనలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో కాంగ్రెస్ విఫలమయింది. తత్ఫలితంగానే అధికారాన్ని మళ్లీ కైవసం చేసుకోలేకపోయింది. ప్రస్తుత ఫలితాలను బేరీజు వేసుకుంటే..లేదా గత ఫలితాలను బేరీజు వేసుకున్నా... ప్రజలు విజ్ఞతతో ఓటేశారని చెప్పాలి. అందుకే ప్రస్తుత నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ జాతీయ రాజకీయాలలో ప్రధాన శక్తి కావడం అసంభవమనే చెప్పాలి. అలాగే నమ్మించి గొంతుకోసే రాజకీయాలకు చెల్లుచీటీ తప్పదని కూడా గగుర్తించాలి. వ్యూహకర్తల బుట్టలో పడి కోరి అపజయాలను తెచ్చుకోకుండా ప్రజలతో మమేకం కావడం ద్వారా వారి మనసులను గెలుచునే రాజకీయాలు చేయాలి. ఇప్పుడు అధ్యక్షుడుని మార్చినంత మాత్రాన కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటారా అన్నది ముఖ్యం.

## ములాయం మృతికి బండి సంజయ్ సంతాపం



**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మరణం బాధాకరమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ములాయం సింగ్ కేంద్ర మంత్రిగా, యూపీ సీఎంగా మూడు సార్లు పనిచేశారన్నారు. మొత్తం 8 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సృష్టించారని కొనియాడారు. ములాయంసింగ్ యాదవ్ ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని కోరుకుంటూ.. ఆయన కుటుంబానికి బండి సంజయ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా అనారోగ్యంతో బాధపడుతున్న ములాయం గురుగ్రామ్ నగరంలోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోమవారం ఉదయం 8.30 గంటలకు మరణించారు.

## నేడు హైదరాబాద్‌కు మాణిగం ఠాకూర్

**హైదరాబాద్, అక్టోబర్ 10 (సమ సమాజం):** కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్కం ఠాగూర్ మంగళవారం హైదరాబాద్‌కు రానున్నారు. నెల రోజుల పాటు రాష్ట్రంలోనే ఠాగూర్ మకాం వేయనున్నారు. మునుగోడు ఉప ఎన్ని , రాహుల్ భారత్ జోడో యాత్ర నేపథ్యంలో ఠాగూర్ రంగంలోకి దిగారు. నేటి సాయంత్రం వచ్చి మూడు రోజుల తర్వాత వెళ్లి మళ్లీ తిరిగి రానున్నారు. ఠాగూర్ వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు వెళ్లి తిరిగి హైదరాబాద్‌కురానున్నారు. వారం రోజుల తర్వాత పూర్తి స్థాయిలో తెలంగాణలో మకాం వేయనున్నారు. మునుగోడు ఉప ఎన్నిక, భారత్ జోడో యాత్ర ముగిసే వరకు ఆయన రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఉపఎన్నికల్లో పార్టీ పని తీరును పరిశీలించేందుకు మాణిక్కం ఠాగూర్ స్వయంగా మునుగోడులో పర్యటించనున్నారు. అలాగే జోడో యాత్ర ఏర్పాట్లను కూడా పరిశీలించనున్నారు.

# ఎంపి పర్వేశ్ సాహిబ్ విద్వేష ప్రసంగం

(మొదటి పేజి తరువాయి) వ్యవహరిస్తే రాజ్యాంగానికి ఏం విలువ ఉంటుంది' అని ట్వీట్ చేశారు. ముస్లింలపై బీజేపీ యుద్ధం ప్రారంభించిందనేది నిజం అని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ అన్నట్లుగా అందులో పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ విద్వేష ప్రసంగంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మౌనం వహించడాన్ని అసదుద్దీన్ తప్పుపట్టారు.

# ఆర్థికశాస్త్రంలో ముగ్గురు అమెరికన్లకు నోబెల్

(మొదటి పేజి తరువాయి) పేరు.. 'స్వెరైస్ రిక్స్ బ్యాంక్ ప్రైజ్ ఇన్ ఎకానమిక్ సైన్సెస్ ఇన్ మెమోరీ ఆఫ్ అల్ఫ్రెడ్ నోబెల్' డిసెంబరు 10న స్వీడన్ రాజధాని స్టాక్‌హోంలో నోబెల్ బహుమతుల ప్రదానోత్సవం జరగనుంది. నోబెల్ ప్రైజ్ కు ఎంపికైన ముగ్గురు ఆర్థికవేత్తలకు కలిపి రూ.7.50 కోట్ల ప్రైజ్ మనీతో పాటు మెడల్, డిఎ÷-లొమా అందిస్తారు. దేశాల ఆర్థిక వ్యవస్థల నిర్మాణంలో బ్యాంకుల పాత్ర ఏమిటి ప్రత్యేకించి ఆర్థిక సంక్షోభాలు దేశాలను అలుముకున్నప్పుడు బ్యాంకుల పాత్ర ఏమిటి బ్యాంకులు కుప్ప కూలకుండా నిరోధించడం ఎందుకు అతి ముఖ్యం ? అనే అంశాలు కేంద్రంగా ఈ ముగ్గురు ఆర్థిక వేత్తల అధ్యయనం జరిగింది. బ్యాంకులను సంక్షోభాల నుంచి ఎలా గ్టటెక్కించాలి ? ఆర్థిక సంక్షోభాల సమయంలో దేశాలు ఎలా స్పందించాలి ? అనే ప్రశ్నలకూ సమాధానం ఇచ్చేలా వారి అధ్యయనం జరిగింది. బెన్ ఎస్.బెర్నాంకే 2006 నుంచి 2014 సంవత్సరాల మధ్యకాలంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ కు 14వ చైర్మన్ గా వ్యవహరించారు. ఈ వ్యవధిలో ఆయన ఎన్నో కీలక సవాళ్లను ఎదుర్కొన్నారు. అంతకుముందు 2000 సంవత్సరంలో అమెరికాను అతలాకుతలం చేసిన ఆర్థిక సంక్షోభం నీడలు తొలగిపోయేలా ఉండేందుకు అవసరమైన ఉపశమన చర్యలను పకడ్బందీగా అమలు చేశారు. అందుకే ఆయనను 2009 సంవత్సరంలో 'టైమ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్' గా ప్రకటించారు. ఆర్థిక సంక్షోభం ఊపిరి సలుపని పరిస్థితులు సృష్టించినప్పుడు బ్యాంకులను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానికి మార్గం చూపేలా 2006 నుంచి 2014 సంవత్సరాల మధ్యకాలంలో ఆయన అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధానాలకు రూపకల్పన చేశారు. ఆర్థిక వేత్తలు డగ్లస్ డబ్లు.డైమండ్, ఫిలిప్ హెచ్.డైబ్వింగ్ లు బ్యాంకులు కుప్పకూలినప్పుడు ఆర్థిక వ్యవస్థలు, ప్రభుత్వాల స్పందన ఎలా ఉండాలనే దానిపై పకడ్బందీ ప్రణాళికలను ప్రతిపాదించారు. బ్యాంకుల్లోని డిపాజిట్లపై ప్రభుత్వం బీమా (డిపాజిట్ ఇన్సూరెన్స్) చేయాలని సూచించారు. దేశ ప్రభుత్వమే బ్యాంకుల్లోని తమ డిపాజిట్లకు పూచీకత్తుగా ఉందనే విషయం డిపాజిటర్లకు తెలిస్తే.. బ్యాంకులు దివాలా తీసిన సందర్భాల్లో వాళ్లు క్యూ కట్టే అవకాశం ఉండదని తెలిపారు.

# ఉక్రెయిన్‌పై విరుచుకు పడ్డ రష్యా

(మొదటి పేజి తరువాయి) ఉక్రెయిన్ కూల్చివేయడంతో ప్రతీకార దాడులను రష్యా తీవ్రతరం చేసింది. వరుసపెట్టి రష్యా పాల్పడుతున్న దాడుల్లో 13 మంది చనిపోయినట్టు తెలుస్తోంది. 60 మందికి పైగా తీవ్ర గాయాలపాలైనట్టు సమాచారం. జఫోరిజ్జియాలోని నివాస ప్రాంతాలు లక్ష్యంగా రష్యా 75 మిసైల్ దాడులకు పాల్పడిందని ఉక్రెయిన్ విదేశాంగ శాఖ వెల్లడించింది. రష్యా చేపట్టిన అటాక్స్‌తో ఉక్రెయిన్ వణికిపోతోంది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అధ్యక్ష కార్యాలయంపై కూడా రష్యా దాడులు చేపట్టింది. మిస్సైళ్ల దాడికి కీవ్‌లో ఎక్కడ చూసినా తగులబడుతున్న దృశ్యాలు, భయంతో జనాలు పరుగులుపెడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మరో వైపు రష్యా దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తీవ్రంగా తప్పుబట్టారు. ఈ భూమి మీద మేము లేకుండా చేసేందుకు వాళ్లు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మరో వైపు ఉక్రెయిన్ దాడిలో తమ బలగాలకు భారీ నష్టం జరగడంతో అత్యంత కీలకమైన సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశాన్ని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఏర్పాటు చేశారు. పుతిన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం గురించి రష్యన్ మీడియా ప్రముఖంగా ప్రస్తావించింది. కెర్చ్ బ్రిడ్జి కూల్చివేతపై ఈ సమావేశంలో ప్రముఖంగా చర్చించే అవకాశం ఉంది. ఉక్రెయిన్‌పై అణు దాడులు జరుపుతామని రష్యా హెచ్చరికలు జారీ చేస్తున్న వేళ అలాంటి పనులకు పాల్పడవద్దని పోప్ విజ్ఞప్తి చేశారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని ఆయన కోరారు. క్రిమియాలోని కెర్చ్ వంతెన పేల్చివేతను పుతిన్ తీవ్రంగా పరిగణించినట్టు కనిపిస్తోంది. ఈ ఘటనను ఉగ్రవాద చర్యగా పుతిన్ అభివర్ణించారు. దానికి వ్యూహరచన చేసింది ఉక్రెయిన్ సీక్రెట్ సర్వీసెస్ అని ప్రకటించారు. రష్యా పౌరులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినందుకే ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారనడంలో ఎటువంటి అనుమానం లేదని రష్యా ప్రకటించింది. రష్యాను, రష్యా స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్‌లోని క్రిమియా ద్వీపకల్పానికి ఈ వంతెన అనుసంధానంగా నిలుస్తుంది.కెర్చ్ వంతెనపై పేలుడు జరిగిన సమయంలో దానిపై ఒక ట్రక్కు ప్రయాణిస్తున్నట్టు స్పష్టంగా రికా÷-డంల్గ÷ంది. అదే సమయంలో పక్కనున్న మరో వంతెనపై ఇంధన వ్యాగన్లతో ఒక రైలు వచ్చింది. ఆ రైలు ట్రక్ సమీపంలోకి రాగానే పేలుడు సంభవించినట్టు కనిపిస్తోంది. అయితే ఈ పేలుళ్లు ట్రక్ నుంచే జరిగినట్టు ఎక్కడా తెలియడం లేదు. అదే సమయంలో బ్రిడ్డి కింద వంతెన మధ్య నుంచి ఒక చిన్న పడవ వంటిది తేలుతూ బయటకు వచ్చినట్టు ఈ వంతెనపై అమర్చిన కెమెరాల్లో రికా÷-డంల్గ÷ంది. దీన్ని బట్టి సముద్ర డ్రోన్ సాయంతో కెర్చ్ బ్రిడ్జిని పేల్చినట్టు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కెర్చ్ వంతెన పేల్చివేత వ్యక్తిగత స్థాయిలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు పెద్ద ఎదురుదెబ్బగా చెప్పుకోవచ్చు. పుతిన్ చేపట్టిన భారీ ప్రాజెక్టుల్లో ఈ వంతెన కూడా ఒకటి. ఆయనే స్వయంగా ట్రక్ నడిపి ఈ వంతెనను ప్రారంభించారు. ఈ పేల్చివేత కారణంగా యుద్ధక్షేత్రంలో కీలకమైన క్రిమియాకు సరుకులు, ఆయుధాలు, ఇంధన రవాణా దాదాపుగా నిలిచిపోతాయి.

# మునుగోడు అభివృద్ధి కోసమే ఉప ఎన్నిక



### తెలంగాణ తలరాత మార్చే ఎన్నిక ఇది

### బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి

**నల్లగొండ, అక్టోబర్ 10 (సమ సమాజం):** మునుగోడు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసమే రాజీనామా చేసి.. మళ్లీ పోటీ చేస్తున్నట్లు భాజపా అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. తెలంగాణ ప్రజల తలరాతను మార్చే ఉపఎన్నికలో గెలుపు సాధించి... రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు నాంది పలుకుతామన్నారు. ఈ ఎన్నిక తెలంగాణ ప్రజల తలరాతను మార్చే ఎన్నిక.. ఈ గెలుపుతో రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందని అన్నారు. నామినేషన వేసే ముందు ఆయన తనను కలసిన మీడియాతో మాట్లాడారు. కాంట్రాక్టుల కోసమే పార్టీ మారారనే ఆరోపణలను నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి, కేసీఆర్‌కు జరుగుతున్న ధర్మయుద్ధమని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారని, ప్రజల సమస్యలను చర్చించడానికి సీఎం అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వలేదని తెలిపారు. మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాంట్రాక్టుల కోసమే నేను పార్టీ మారానని అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారు. వారి దగ్గర ఆధారాలుంటే నిరూపించమనండి. నేను స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా. లేదంటే వారు రాజకీయ సన్యాసం చేస్తారా అని సవాలు చేస్తున్నాను. ఆరోపణలకు ఆధారాలు చూపించకుంటే నేను వారిపై పరువునష్టం దావా వేస్తానని అన్నారు. ప్రజస్వా మ్యాన్ని ఖూనీ చేసి, నియంతలాగా పాలిస్తున్న కేసీఆర్ దిగి రావాలంటే ఇక్కడ ఉపఎన్నిక రావాలని, అప్పుడే ప్రభుత్వం దిగి వస్తుందని నేను ఉపఎన్నికకు సిద్ధమయ్యానని కోమటిరెడ్డి అన్నారు. కేంద్ర నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఈఎస్‌ఐ ఆసుపత్రి నిర్మాణంతో పాటూ టెక్స్‌టైల్ పార్కును నిర్మిస్తానని హామీఇచ్చారు. గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు ఇతర సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. 2018లో నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించినా ప్రతిపక్షంలో ఉండటం వల్ల నేను ఏం చేయలేకపోయానని చింతించారు. ఇప్పుడు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా సాయంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళతానని పేర్కొన్నారు. వేలకోట్లు అవినీతి సొమ్ముతో ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా కౌరవసైన్యం మోహరించిందన్నారు. ప్రజలంతా ఇది గమనించి చరిత్రలో నిలిచిపోయే విధంగా తీర్పునివ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజం సైతం మునుగోడు ప్రజలకు మద్దతివ్వాలని కోరుకున్నారు. ఒకప్పుడు నియోజకవర్గంలో రైతులకు ఏం కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సి వచ్చేది. ఇప్పుడు వారు అడిగిందే తడువుగా అన్ని పనులు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉంది.

# చర్లగూడెం భూ నిర్వాసితుల కు మద్దతు

(మొదటి పేజి తరువాయి)అన్నారు. వారికి బిజెపి అండగాఉంటుందని హామీ ఇచ్చారు. దీక్షా శిబిరం సందర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ వారి ఆందోళనకు మద్దతు ప్రకటించారు. కేసీఆర్ మెడలు వంచి భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాడుతుందని హామీ ఇచ్చారు. ÷ూ తరపున కొట్లాడే బిజెపికే మునుగోడు ఎన్నికల్లో ఓటేస్తామని చర్లగూడెం భూ నిర్వాసితులు స్పష్టం చేశారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో పలు మార్పులు

సమయానికి 15 నిమిషాల ముందుగానే అంటే ఉదయం 10.15గంటలకు పరీక్ష కేంద్రం గేటు మూసివేసి, అభ్యర్థుల్ని అనుమతించబోమని వెల్లడించింది. పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు చెప్పులతోనే రావాలని, బూట్లు ధరించరాదని స్పష్టీకరించింది. గోరింటాకు, సిరా, టాటూస్ తదితరాలతో చేతులు, కాళ్లకు అలంకరణలు చేసుకుని రావద్దని తెలిపింది. తప్పుడు ధ్రువీకరణ లతో హాజరైనా, ఒకరి పేరిట మరొకరు వచ్చినట్లు తెలిసినా క్రిమినల్ కేసులు పెడతామని, కమిషన్ పరీక్షల నుంచి డీబార్ చేస్తామని హెచ్చరించింది. ఇక.. ఓఎంఆర్ పత్రంలో వైట్నర్, చాక్‌పౌడర్, బ్లేడ్, రబ్బరు వాడితే ఆ పత్రాన్ని అనర్హమైనదిగా గుర్తించి, మూల్యాంకనానికి పరిగణించరు. పరీక్ష సమయం ముగిసే వరకు అభ్యర్థులు బయటకు వెళ్లడానికి అనుమతించరు. వీలైనన్ని బహుళ సిరీస్‌లతో ప్రశ్నపత్రాలను కమిషన్ సిద్ధం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1,041 పరీక్ష కేంద్రాల్లో ఈనెల 16న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనుంది. మొత్తం 503 పోస్టులకు రాష్ట్రంలో 3,80,202 మంది హాజరు కానున్న ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను ఆదివారం నుంచి కమిషన్ అందుబాటులోకి తెచ్చింది.వెబ్‌సైట్ నుంచి వాటిని డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా ప్రత్యేక లింకు ఏర్పాటుచేసింది. అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ల డిజిటల్ ఇమేజ్ స్కానింగ్ అనంతరం డిజిటల్ ఓఎంఆర్ కాపీలను కమిషన్ తన వెబ్‌సైట్‌లో ఉంచనుంది.ప్రిలిమినరీ అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ తీసుకున్నాకే పరీక్ష రాసేందుకు అనుమతిస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ప్రిలిమినరీ రాసేటపుడు తీసుకున్న బయోమెట్రిక్, మెయిన్స్‌కి వచ్చినపుడు తీసుకునే దానితో సరిపోలితేనే ప్రధాన పరీక్ష రాసేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. కనానికి పరిగణనలోకి తీసుకోబోమని వెల్లడించింది. పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించేందుకు ముందుగా హాల్‌టికెట్‌తో పాటు పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరుకార్డు, ఆధార్‌కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపుకార్డు, డ్రైవింగ్ లైసెన్సు తదితర ప్రభుత్వం జారీచేసిన ఏదైనా ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలి.హాల్‌టికెట్లను అభ్యర్థులు ఏ4 సైజు పేజీపై ప్రింటు తీసుకోవాలి. మరింత స్పష్టతకు కలర్ ప్రింట్ అయితే బాగుంటుంది. ఒకవేళ అభ్యర్థి ఫొటో, సిగ్నేచర్ ప్రింట్ కాకుంటే మూడు పాస్‌పోర్టు ఫొటోలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ తీసుకుని, పరీక్ష కేంద్రంలోని ఇన్విజిలేటర్‌కు హామీపత్రం ఇవ్వాలి. లేకుంటే ఆ అభ్యర్థిని అనుమతించరు.అభ్యర్థి పరీక్ష కేంద్రానికి ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలి. పరీక్ష కేంద్రం గేటు 10.15కు మూసివేస్తారు.ప్రశ్నపత్రం తెరవగానే అందులో 150 ప్రశ్నలు ముద్రించారా? లేదా? చూసుకోవాలి. పొరపాట్లు ఉంటే మరొకటి అడిగి తీసుకోవాలి.ప్రశ్నపత్రంపై జవాబులను ఎట్టిపరిస్థితుల్లో మార్కు చేయకూడదు. ఓఎంఆర్ షీట్లో పేర్కొన్న స్థలంలో కాకుండా ఎక్కడైనా హాల్‌టికెట్ నంబరు రాసినా, ఇతర గుర్తులు వేసినా, ఆ పత్రాన్ని చెల్లనిదిగా పరిగణిస్తారు.

# నేడు సొంతూరులో ములాయం అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి) ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాజ్‌నారాయణ్ వంటి గొప్ప నేతల స్ఫూర్తితో ములాయం సింగ్ యాదవ్ రాజకీయాల్లోకి వచ్చారని సీఎం కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్, వారి కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదిలావుంటే ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా,కేంద్రమంత్రిగా పనిచేసిన ములాయం సింగ్ తన జీవితాంతం నిరుపేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే పని చేశారన్నారు. చివరి క్షణం వరకు ప్రజా క్షేత్రంలో ఉండి సేవ చేసి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజల అభిమానాన్ని పొందరన్నారు. ములాయం సింగ్ కుమారుడు అఖిలేష్ యాదవ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. స్వర్గీయ ఇంద్రన్నతో ములాయం సింగ్‌కు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ ఫోటోను మంత్రి షేర్ చేసుకున్నారు.

# ఆ 18వేల కోట్లు మునుగోడుకు ఇవ్వండి



(మొదటి పేజీ తరువాయి) నేతలతో కలిసి.. సరిగ్గా చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చాయి. మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి వల్ల ఆగిపోయిన అభివృద్ధి.. టీఆర్ఎస్‌తో ముందుకు వెళ్తుందన్నారు గులాబీ నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధికి పట్టంకట్టేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. మోసకారి రాజగోపాల్ రెడ్డి మాటలను ప్రజలు నమ్మరని.. కాంట్రాక్టుల కోసం ఆయన అమ్ముడుపోయారని అందరికీ తెలుసంటూ మంత్రి జగదీశ్ రెడ్డి ఈ విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షాలకు మంత్రి జగదీశ్ రెడ్డి ఈ సందర్భంగా సవాల్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కట్టబెట్టిన 18 వేల కోట్లు మునుగోడు, నల్లగొండ అభివృద్ధికి ఇవ్వండి.. ఉప ఎన్నికల బరిలో నుంచి తప్పుకుంటామని స్పష్టంచేశారు. అలా చేస్తే సీఎం కేసీఆర్ ను ప్రాధేయపడైన ఒప్పిస్తామని పేర్కొన్నారు. ఒక వ్యక్తి కోసం 18000 కోట్ల రూపాయిలు ఇవ్వడం ఏమిటంటూ ప్రశ్నించారు. ఆయన సొంతానికి ఇచ్చే సొమ్ము గంటలకు నామ పత్రాలు దాఖలు జిల్లా అభివృద్ధికి ఇవ్వండి.. అప్పుడు అందరూ బాగుపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలతోపాటు.. కమ్యూనిస్టు నేతలు పాల్గొన్నారు. కాగా, మునుగోడు మండలం కొరటికల్‌లో ఉపఎన్నికల ప్రచారాన్ని టీఆర్ఎస్ అధికారికంగా ప్రారంభించింది. ఆ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బతుకమ్మలు, బోనాలతో స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని కొరటికల్ గ్రామంలో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచారంలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల కోసమే ఉప ఎన్నికలు సృష్టించారని ధ్వజమెత్తారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడానికే ఈ కుట్రలు, కుతంత్రాలు అని మండిపడ్డారు. సస్యశ్యామలం అవుతున్న తెలంగాణలో మంటలు సృష్టించేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ధ్వజమెత్తారు. హిందూ మతం గురించి వేదాలు వల్లించే బీజేపీ ప్రభుత్వం.. యాదాద్రి పునర్ నిర్మాణానికి రూ. 100 కూడా చందా ఇవ్వలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 1000 కోట్లతో యాదాద్రిని పునర్ నిర్మించారు. మోదీ, అమిత్ షాలు మాత్రం రాజగోపాల్ రెడ్డికి రూ. 18 వేల కోట్లు అప్పనంగా అప్పగించారని నిప్పులు చెరిగారు. హిందూ మతానికి అంబాసిడర్లు అంటూ ఇతర మతాల మీద విషం చిమ్మే బీజేపీ యాదాద్రి పునర్ నిర్మాణానికి నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

# నామినేషన్ వేసిన రాజగోపాల్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి) లేవనెత్తినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేనైనందుకు తనపై కక్షసాధింపుకు పాల్పడ్డారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలు లేకుండా కేసీఆర్ అణగదొక్కుతున్నారని తెలిపారు. కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తాను రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. దేశంలో ఏ సీఎం పాల్పడనంతా అవినీతికి కేసీఆర్ పాల్పడ్డారని ఆరోపించారు. కేసీఆర్ అవినీతి సొమ్మును మోడీ, అమిత్ షా కక్కిస్తారని రాజగోపాల్ రెడ్డి చెప్పారు. సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు పెట్టి సొంత విమానం కొనేది దుబాయికో.. సింగపూర్ కో పారిపోవడానికేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడ్డదని, వాళ్లు జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. మోడీ, అమిత్ షాలకు భయపడి కేసీఆర్ విమానం కొనుగోలు చేశారని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చే కాంట్రాక్టులకు ఆశపడి తాను బీజేపీలోకి వెళ్లినట్లు టీఆర్ఎస్ నాయకులు అసత్యం ప్రచారం చేస్తున్నారని రాజగోపాల్ రెడ్డి ÷ర్ అయ్యారు. తాను బీజేపీకి అమ్ముడు పోలేదని యాదగిరి లక్ష్మినరసింహా స్వామి సాక్షిగా ప్రమాణం చేస్తానని, మరి కాదని కేసీఆర్, కేటీఆర్ ప్రమాణం చేస్తారా అని రాజగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు. దేశం మొత్తం మునుగోడు వైపే చూస్తోందని, ఈ ఎన్నికతో కేసీఆర్ కుటుంబ పాలన అంతమవడం ఖాయమన్నారు. నల్గొండ జిల్లా ఉద్యమాల ఖిల్లా అని పేర్కొన్న రాజగోపాల్ రెడ్డి... దమ్ముంటే మునుగోడు నుంచి పోటీ చేయాలని కేసీఆర్ కు సవాలు విసిరారు. బీజేపీ పులి లాంటి పార్టీ అని, తన గెలుపుతో కేసీఆర్ పాలనకు బొంద పెడ్తామని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికలో ఓటర్లను ప్రలోభపెట్టడానికి టీఆర్ఎస్ నాయకులు పోలీసుల వాహనాల్లోనే డబ్బు సంచులను తరలిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. సోమవారం మునుగోడు బీజేపీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నామినేషన్ వేయగా... ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, వివేక్ వెంకటస్వామితో పాటు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడారు. మునుగోడు ప్రజల రుణం తీర్చుకోవడానికే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని తెలిపారు. రాజీనమా తర్వాత ఆయనకు వస్తున్న ప్రజా స్పందనను చూసి కేసీఆర్ ఫాంహౌజ్ నుంచి బయటకు వచ్చారని విమర్శించారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని ఎలాగైనా ఓడించాలనే కుట్రతో సీఎం కేసీఆర్ వందల కోట్ల రూపాయలు పంచి పెడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారం మొత్తం పోలీసుల ఆధ్వర్యంలో జరగడం సిగ్గచేటని మండిపడ్డారు. టీఆర్ఎస్ కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మునుగోడులో తిష్ట వేశారని, వారంతా ఇక్కడి ప్రజలను రకరకాలుగా ప్రలోభపెడుతున్నారని ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మోటర్లకు మీటర్లు వస్తాయని, రైతు బంధు, కల్యాణలక్ష్మి వంటి పథకాలు బంద్ పెడ్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడులో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, ఈ విజయంతో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కూడా పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. సాక్షాత్తు సీఎం ఓ చిన్న గ్రామానికి ఎన్నికల ఇంచార్జ్ గా రానుండటం చూస్తే టీఆర్ఎస్ లో ఓటమి భయం మొదలైందని అర్థమవుతుందన్నారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డి గెలుపు 4 కోట్ల మంది ఆత్మగౌరవానికి ప్రతీక అని ఈటల రాజేందర్ తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ఇచ్చే డబ్బులను తీసుకోవాలని, ఓటు మాత్రం బీజేపీకే వేయాలని కోరారు. మునుగోడులో టీఆర్ఎస్ డబ్బు పంపిణీపై చర్యలు తీసుకోవాలని ఈటల రాజేందర్ ఎన్నికల కమిషన్ ను కోరారు.

# నీళ్లు,నిధులు, నియామకాలు ఏవని ప్రశ్న

## జర్నలిస్ట్ అధ్యయనవేదిక సదస్సులో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,అక్టోబర్10(సమ సమాజం): రాష్ట్రంలోని నిరుద్యోగులకు సీఎం కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారని కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. జర్నలిస్ట్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అయితే కొత్త రాష్ట్రానికి వరుసగా రెండు సార్లు సీఎం అయిన కేసీఆర్... నిరుద్యోగులను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రం కోసం తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టిన విద్యార్థులను కేసీఆర్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్... రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త ఉద్యోగాల సంగతి పక్కన పెడితే.. ఉన్న ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల నోరు నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా లబ్ది పొందుతున్న ప్రైవేట్ కంపెనీల్లో 75 ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని.. కానీ రాష్ట్రంలో మాత్రం వాటి ఊసే లేదన్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా యువకులు మద్యం, గంజాయికి అలావాటు పడి.. క్రిమినల్స్ లా తయారయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సమస్యపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని, లేకుంటే యువత నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రజా సంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు, మేధావులు ప్రశ్నిస్తే.. రాష్ట్ర ప్రభుత్వాలు భయపడేవని, కానీ ఇవాళ అలా ప్రశ్నించిన వారిని అక్రమ కేసులు పెడుతూ జైలు పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు కార్మికుల తరఫున పోరాడేవారు కార్మిక మంత్రులుగా ఉండేవారన్న పొన్నం ప్రభాకర్... కానీ ఇవాళ కార్మికులను దోచుకుంటున్న మల్లారెడ్డి లాంటి వాళ్లు కార్మిక మంత్రులుగా ఉంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెడతామని, రానున్న రోజుల్లో ప్రజలను చైతన్య పరిచేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ విద్యావిధానాన్ని నాశనం చేశారని అన్నారు.

# నిర్లక్ష్యంతోనే మునుగోడులో నిలిచిన అభివృద్ధి

## క్యాడర్ మొత్తం తనవెంటే ఉందన్న పాల్వాయి



నల్లగొండ,అక్టోబర్10(సమ సమాజం): పాలకుల నిర్లక్ష్యంతోనే మునుగోడు అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి అన్నారు. రాజగోపాల్ రెడ్డి సొంత ప్రయోజనాల కోసం బీజేపీలో చేరారని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్ క్యాడర్ మొత్తం తనతోనే ఉందని తెలిపారు. పాల్వాయి బిడ్డగా తనకు ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుందన్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 3న మునుగోడుకు ఉపఎన్నిక నిర్వహించనున్నట్లుగా ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. 6వ తేదిన కౌంటింగ్ నిర్వహించనున్నట్లుగా ఈసీ వెల్లడించింది. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి, బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బరిలో ఉన్నారు. ఈ ఉపఎన్నిక పై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

# వీఆర్ఏల ఆందోళన ఉధృతం

(మొదటి పేజీ తరువాయి) ఉంటాయో,, ఊడ్తయో తెల్వడం లేదని.. ఇంకోవైపు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబాలు పూటగడవని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు చేయమని అడుగుతున్నామే తప్ప.. గొంతెమ్మ కోరికలేమీ కాదని ఈ సందర్భంగా వీఆర్ఏలు గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఇండ్లు, పొలాలు, జాగాలు, పెద్దల ఆస్తులన్నీ తాకట్టు పెడుతున్నా కష్టాలు తీరడం లేదని..చాలా మంది పూట గడవని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆత్మీయులు అనారోగ్యాలకు గురైతే.. వైద్యం చేయించి కాపాడుకోలేకపోతున్నామని వీఆర్ఏలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని చెప్పారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌లో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు వీఆర్ఏలు. తహసీల్దార్ కార్యాలయం గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. నిరసన చేపట్టి 78 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ 23 వేల మంది వీఆర్ఏలు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అయినా సర్కార్ స్పందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని.. లేకుంటే సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి సిద్ధమవుతామని వీఆర్ఏలు ప్రకటించారు. మెదక్ జిల్లాలోనూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. శివ్వంపేట తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. ఆఫీసర్లు లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 78రోజులు ఆందోళన చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి తాహసీల్దార్ ఆఫీసు ముందు వీఆర్ఏల ఆందోళన సంగారెడ్డి జిల్లాలో వీఆర్ఏల ఆందోళనలు కొనసాగుతున్నాయి. పఠాన్ చెరు మండలంలోని తహసీల్దారు ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. అధికారులు లోపలికి వెళ్లకుండా.. గేటు ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. పేస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ తహశీల్దార్ కార్యాలయాన్ని వీఆర్ఏలు ముట్టిడించారు. కార్యాలయం ప్రధాన గేటు ముందు బైఠాయించి అధికారులు, సిబ్బంది లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది 78 రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పేస్కేల్ అమలు చేయాలని.. విద్యార్హతలను బట్టి వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో రైళ్ల రద్దు

(మొదటి పేజీ తరువాయి) సమాచారం అందిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ రైళ్లకు సంబంధించి ముందుగానే బుక్‌చేసుకున్న టికెట్లను రద్దుచేస్తున్నామని ఐఆర్‌సీటీసీ తెలిపింది. కౌంటర్లలో టికెట్లు కొనుగోలుచేసినవారు అధికారులను సంప్రదించాలని సూచించింది. మరోవైపు ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడుపనున్నది. ఇందులో పలు సింగిల్ వే రైళ్లు కూడా ఉన్నాయి. సికింద్రాబాద్-యశ్వంపూర్ (07151) రైలు సోమవారం రాత్రి 8 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.30 గంటలకు గమ్యస్థా నానికి చేరుకోనున్నది. యశ్వంత్‌పూర్-సికింద్రాబాద్ (07152) రైలు మంగళవారం సాయంత్రం 5గంట లకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30 గంటలకు గమ్యస్థానానికి చేరుతుంది. రెండు రైళ్లు కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూల్ సిటీ, డోన్, అనంతపూర్, ధర్మవరం, హిందూపూర్, యెహలంక స్టేషన్లలో ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. అలాగే సోమవారం పూర్ణా-తిరుపతి మధ్య సింగిల్ వే స్పెషల్ ట్రైన్ (07633)ను నడుపనున్నట్లు చెప్పింది. రైలు రాత్రి 11.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 10.10 గంటలకు గమ్యస్థానానికి చేరనున్నది. అలాగే ఈ నెల 12న నర్సాపూర్-తిరుపతి, విజయవాడ-ధర్మవరం మధ్య సింగిల్ వే స్పెషల్ ట్రైన్స్‌ను నడుపనున్నట్లు పేర్కొంది. నర్సాపూర్-తిరుపతి (07130) రాత్రి 8.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 06.45 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందని, విజయవాడ-ధర్మవరం (07131) రాత్రి 11.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు.

# నేటినుంచి హైదరాబాద్‌లో శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) వేంకటేశ్వర వైభవోత్సవాల ద్వారా వీటిని చూసి తరించే అదృష్టం లభిస్తుందని జెఈవో శ్రీ వీరబ్రహ్మం చెప్పారు. ఇటీవల నెల్లూరులో నిర్వహించిన వైభవోత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారని, అక్టోబరు 11 నుంచి 15 వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించే శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు లక్షలాది మంది భక్తులు స్వామివారి సేవలు చూసి తరించే అవకాశం లభిస్తుందని చెప్పారు. వైభవోత్సవాల గురించి హైదరాబాద్ మహానగరంలో 10 రోజుల ముందునుంచే ప్రచార రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వైభవోత్సవాల ఏర్పాట్లపై సోమవారం అధికారులతో వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. సందర్భంగా జెఈవో మాట్లాడుతూ స్టేడియంలో భక్తులు సులువుగా గుర్తించగలిగే ప్రాంతంలో టీటీడీ పంచ గవ్య ఉత్పత్తుల విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. వేదికతోపాటు స్టేడియంలో శోభాయమానంగా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, ఫ్లెక్సీలు, ఆర్చిల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందు వల్ల అవసరమైనన్ని ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం, అన్నప్రసాదాల పంపిణీ, రవాణా, వసతి, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నెల్లూరు వైభవోత్సవాల తరహాలో పోటు, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. భక్తులు ఎండకు, వర్షానికి ఇబ్బంది పడకుండా జర్మన్ షెడ్డు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు సేవలందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను ఆహ్వానించాలన్నారు. భక్తులకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్టేడియంలో ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆహ్వాన పత్రికలు, భక్తులకు పాసులు అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. వేదిక మీద ఉండే సిబ్బంది, అధికారులు తప్పని సరిగా టీటీడీ డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. సేవల ప్రారంభానికి ముందు ప్రవచనాలు, ఆయా సేవల విశిష్టతను భక్తులకు తెలియజేసేందుకు ఇప్పటి నుంచే తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సంగీత, నృత్య కార్యక్రమాల ద్వారా స్వామివారి వైభవాన్ని కళ్లకు కట్టేలా ప్రదర్శించే విధంగా కళాకారులను ఎంపిక చేయాలని సూచించారు. స్వామివారి సేవలను అద్భుతంగా వివరించగలిగే వ్యాఖ్యాతలను ఎంపిక చేసుకోవాలని కోరారు.

# జిల్లాలో వివాదాస్పదంగా దళితబంధు

(మొదటి పేజీ తరువాయి) చేసుకుంటూ విమర్శల దాడిని కొనసాగిస్తున్నాయి. కాగా మొత్తానికి దళిత బంధు పథకం కింద ఎంపికైన వారికి సంబురం నింపుతుండగా ఎంపిక కాని పేద దళితుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. అలాగే అధికార టిఆర్ఎస్ పార్టీ దళితబందు పథకాన్ని తమ రాజకీయ అస్త్రంగా ప్రచారం చేసుకుంటూ దూకుడు ప్రదర్శిస్తున్న నేపథ్యంలో ఈ పథకంలోని లోసుగులు లోపాలతో ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీలు ఎదురుదాడిని కొనసాగిస్తున్నాయి. కాంగ్రెస్‌పార్టీ ఓ అడుగు ముందుకు వేసి ఏకంగా దళిత దండోరా పేరిట మంత్రి నిర్వాహకంపై చేపట్టిన ఆందోళన రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. దళితదండోరా పేరిట ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటీ మహేశ్వర్ రెడ్డి కలెక్టరేట్ ముందు దీక్షకు సిద్ధం కావడంతో పోలీసులు ఆయన దీక్ష చేపట్టకుండా ఆంక్షలు విధించారు. అయితే మహేశ్వర్‌రెడ్డి ఏకంగా ఆయన ఇంట్లోనే దళితులందరితో కలిసి దీక్ష చేపట్టారు. బీజేపీ నాయకులు మంత్రి నిరసిస్తూ దళితులకు అండగా ఉంటామంటూ ప్రకటించారు. దళితులతో కలిసి మంత్రిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు కూడా బీజేపీ నాయకులు ముందు నడిచారు.

# తెలంగాణ ఆత్మగౌరవం మంటగలిపిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి) మెజార్టీతో గెలిపించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారుడు, పోరాట యోధుడు తెరాసలో లేరని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. చండూరులో రాజగోపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మంటలో కలిపివేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ పదాన్ని తొలిగించారని వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నా. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మంట కలిపేశారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తెలంగాణ పదాన్ని తొలిగించారు. అహంకారాన్ని దెబ్బతీయడానికి మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎంత డబ్బు, మద్యం పంచినా ప్రజలు భాజపానే గెలిపిస్తారని కిషన్‌రెడ్డి అన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మరోసారి తనదైన శైలిలో సీఎం కేసీఆర్?పై విమర్శనాస్త్రాలు సంధించారు. మునుగోడులో హుజూరాబాద్ ఫలితమే వస్తుందని ఈటల స్పష్టం చేశారు. తెరాస పార్టీ పుట్టక ముందే రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్టర్ అన్న ఈటల.. కాంట్రాక్టులు, కమీషన్ల కోసం భాజపాలో చేరారని తెరాస నేతలు ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు. మునుగోడు ఉపఎన్నికతో తెరాస దోపిడీ దుకాణం బంద్ అవుతుందని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ప్రచారంలో భాగంగా ప్రతి వాడకు, పల్లెకు వెళ్తామని చెప్పారు. ఎవరు వచ్చి ఏం చెప్పినా కాషాయం మాత్రమే గుండెల్లో ఉండాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు. రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈటల కోరారు. సోమవారం రాజగోపాల్ రెడ్డి నామినేషన్ వేశారు. భారీగా తరలివచ్చిన అగ్రనాయకత్వం, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కోమటిరెడ్డి ర్యాలీగా బయలుదేరారు. బంగారి గడ్డ నుంచి ఆర్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.కోమటిరెడ్డి వెంట తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, వెంకటస్వామి, మనోహర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి ఉన్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఇడి దూకుడు

(మొదటి పేజీ తరువాయి) హైదరాబాద్,అక్టోబర్10(ఆర్ఎన్ఎ):ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వేగం పెంచింది. హైదరాబాద్, ఢిల్లీ, పంజాబ్‌లోని ప్రదేశాల్లో శుక్రవారం ఉదయం నుంచి మరోసారి దాడులు చేస్తోంది. రాబిన్ డిస్టిలర్స్‌లో డైరెక్టర్ అభిషేక్‌రావును ఆదివారం రాత్రి సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. అయితే ఇదే కేసులో ఇప్పటికే ఇద్దరిని సీబీఐ అరెస్ట్ చేసింది. విజయ్‌నాయర్, సమీర్ మహేంద్రు అరెస్ట్ తర్వాత.. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో అభిషేక్‌రావును అదుపులోకి తీసుకుంది సీబీఐ. దేశ రాజధాని ఢిల్లీలో వెలుగు చూసిన లిక్కర్ స్కాంలో అరెస్ట్‌లపర్వం కొనసాగుతోంది. ఓన్లీ మచ్ లౌడర్ సీఈఓవిజయ్ నాయర్‌ను అరెస్ట్ చేసింది సీబీఐజ ఇటు ఇండోస్పిరిట్ ఎండీ సమీర్ మహేంద్రును ఈడీ అరెస్ట్ చేసింది. తాజా అరెస్ట్‌లతో తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ప్రకంపనలు మొదలయ్యాయి. లిక్కర్ స్కామ్ విచారణలో ఈడీ, సీబీఐ స్పీడ్ పెంచింది. నిన్నవిజయ్ నాయర్ అరెస్ట్ కాగా.. ఇవాళ మహేంద్రు అరెస్ట్ అయ్యారు. విజయ్‌నాయర్ స్కామ్‌లో కీలక సూత్రధారి కాగా.. సమీర్ మహేంద్రు ఏ5 నిందితుడిగా ఉన్నారు. రాధా ఇండ్రస్ట్రీస్‌కు చెందిన యూకో బ్యాంక్ ఖాతాకు సమీర్ మహేంద్రు కోటి ట్రాన్స్ ఫర్ చేసినట్లు ఈడీ దర్యాప్తులో నిర్ధారణ కావటంతో అరెస్ట్ చేశారు. ఈ స్కామ్‌లో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా సహా మొత్తం 15మందిని నిందితులుగా తేల్చడంతో..ఇంకెంతమంది వెలుగులోకి వస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. ఢిల్లీలోని జోర్‌బాగ్ లో నివాసం ఉంటున్న సమీర్ మహేంద్రును సీబీఐ ఆగస్టులో విచారించింది. ఈ స్కామ్ ఆయనపై వచ్చిన ఆరోపణలపై ప్రశ్నించింది.

# మునుగోడులో మద్యంతో మభ్యపెడుతున్న మల్లారెడ్డి

(మొదటి పేజీ తరువాయి) ప్రలోభపెడుతున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ఆరోపించారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి.. మునుగోడులో విస్కీ తాగుతూ... కార్యకర్తలకు పోస్తూ బయట పడ్డారన్నారు. మంత్రిగా ఆయన కొనసాగడానికి అనర్హుడన్నారు. బీజేపీ (ఃఏఖ) డబ్బును నమ్ముకుని ఎన్నికలకు వెళుతోందని, టీఆర్ఎస్ లిక్కర్‌ను నమ్ముకుని ఎన్నికలకు దిగిందని, కాంగ్రెస్ మాత్రం ఓటర్లు, కార్యకర్తలను నమ్ముకుని ఎన్నికలకు వెళ్తుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. డాన్సుల మల్లారెడ్డి మద్యం సీసాల మల్లారెడ్డిగా మారిపోయారని ఎద్దేవా చేశారు. క్యాబినెట్ అంతా మద్యం బానిసలు.. పేకాట బానిసలు ఉన్నారని మహేష్ గౌడ్ విమర్శించారు.

# మారేడ్‌పల్లి సీఐ నాగేశ్వర్‌రావుపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి) హైదరాబాద్,అక్టోబర్10(ఆర్ఎన్ఎ): మారేడ్‌పల్లి సీఐ నాగేశ్వర్‌రావుపై పోలీసు శాఖ కీలక చర్యలు చేపట్టింది. పోలీసుశాఖ సర్వీసు నుంచి తొలగించింది. మహిళపై లైంగికదాడి, కిడ్నాప్ ఆరోపణల నేపథ్యం లో ఇప్పటికే నాగేశ్వర్‌రావు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నాగేశ్వర్‌రావు ఓ వివాహితను కిడ్నాప్ చేసి, తుపాకీతో బెదిరించి.. లైంగికదాడికి పాల్పడి ఆమె భర్తపైనా దాడి చేసినట్లు ఆరోపణలున్నాయి. బాధితురాలు, ఆమె భర్తను కారులో బలవంతంగా తీసుకువెళ్తుండగా ఇబ్రహీంపట్నం వద్ద కారు ప్రమాదానికి గురైంది. ఈ క్రమంలో సీఐ బారి నుంచి తప్పించుకున్న బాధితులు వనస్థలిపురం పోలీసులను ఆశ్రయిం చగా.. కేసు నమోదైంది. సీఐ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా సీఐని మొత్తంగా పోలీసుశాఖ విధుల నుంచి తప్పించారు.




# చలన చిత్రం



## మోస్ట్ వాంటెడ్ పూజా హెగ్డే


టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్.. ప్రతిచోటా ఇప్పుడు పూజా హెగ్డేదే హవా. స్టార్ హీరోలందరికీ ఆమె ఫస్ట్ చాయిస్. నిజానికి మొదట నార్త్‌లో అదృష్టం కలిసి రాకపోవడంతో సౌత్‌లో లక్‌ని పరీక్షించుకుంది పూజ. సక్సెస్ అయ్యింది. స్టార్ హీరోయిన్ స్టేటస్ సంపాదించింది. అలా అని బీటౌన్‌ని విడిచి పెట్టలేదు. అక్కడా ప్రయత్నాలు సాగించింది. స్టార్టింగ్‌లో కాస్త తడబడినా ఉండేకొద్దీ అక్కడా మోస్ట్ వాంటెడ్ అయిపోయింది. ప్రస్తుతం సర్కస్, కిసీకా భాయ్ కిసీకీ జాన్ సినిమాల్లో నటిస్తోంది. త్వరలో మరో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో జాయిన్ కానుంది. అదే.. 'హౌస్‌ఫుల్ 5'. ఈ ఫ్రాంచైజీ ఏ రేంజ్‌లో సక్సెస్ అయ్యిందో తెలిసిందే. స్టార్ కాస్ట్‌తో భారీ బ్జడెట్‌తో ఇప్పటికే నాలుగు పార్ట్స్ నిర్మించాడు సాజిద్ నడియాడ్‌వాలా. ఇప్పుడు ఐదో పార్ట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నాడు. గత భాగాల్లో కంటే ఇందులో ఎక్కువమంది స్టార్స్ కనిపించనున్నారు. అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేష్ దేశ్‌ముఖ్, జాన్ అబ్రహామ్, బాబీ డియోల్ లాంటి వారంతా యాక్ట్ చేయబోతున్నారు. పూజతో పాటు కృతీ సనన్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కూడా ఫిమేల్ లీడ్స్‌గా కనిపించనున్నారు. నిజానికి ఈ విషయాల్ని ఇంతవరకు ఎవరూ అఫీషియల్‌గా అనౌన్స్ చేయలేదు. ఎందుకంటే ఇంకా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. సినిమా నెక్స్ట్ ఇయర్ సెట్స్‌కి వెళ్తుంది. చాలా టైమ్ ఉంది కాబట్టి అధికారికంగా ప్రకటించడానికి టైమ్ పడుతుందని, ప్రాజెక్ట్ మాత్రం కన్‌ఫర్మ్ అని నిర్మాత సాజిద్ టీమ్‌లోని ఒకరు చెప్పడంతో విషయం బైటికి పొక్కింది. మొత్తానికి బాలీవుడ్‌లో సైతం బిగ్ ప్రాజెక్ట్స్‌లో చోటు సంపాదిస్తూ జెట్ స్పీడులో దూసుకెళ్తోంది పూజ.



## రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు

టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు, తెలుగు సినిమా స్థాయిని ప్రపంచానికి పరిచయం చేసిన దర్శక ధీరుడు డైరెక్టర్ రాజమౌళికి ఇవాళ పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో ఆయనకు విషెష్ చెబుతున్నారు. శాంతినివాసం అనే సీరియల్ తో ఎంట్రీ ఇచ్చి బాహుబలి, ఖీఖీఖీ తో దేశం గర్వించదగ్గ డైరెక్టర్ గా ఎదిగిన రాజమౌళిని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, సాయిధరమ్ తేజ్, బాలీవుడ్ యాక్టర్ అజయ్ దేవ్ గణ్, దర్శకుడు బాబీ రాజమౌళికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. జక్కన్నకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఎల్లప్పుడూ ఆనందగా ఉండాలంటూ జూనియర్ ఎన్టీఆర్ బర్త్ డే విషెస్ చెప్పారు. మీ సినిమాలతో తమకు స్ఫూర్తినివ్వాలంటూ రాజమౌళికి మహేశ్ బాబు బర్త్ డ్ విషస్ చెప్పారు. ఎల్లప్పుడూ విజయాలతో ఆనందంగా ఉండాలని కోరారు.

## ధీంతననా లిరికల్ వీడియో విడుదల




టాలీవుడ్ యాక్టర్లు అల్లు శిరీష్ , అనూ ఎమ్మాన్యుయేల్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ఊర్వశివో రాక్షసివో'. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ప్రాజెక్టు నుంచి మేకర్స్ తొలిపాట ధీంతననా లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాటను పూర్ణ చారి రాయగా..సిద్ శ్రీరామ్ పాడాడు. అచు జమని-అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. హీరోహీరోయిన్ల మధ్య ఫన్, సీరియస్, రొమాంటిక్ ట్రాక్‌తో సినిమా సాగనున్నట్టు టీజర్ ద్వారా చెప్పాడు దర్శకుడు. రాకేశ్ శశి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, సునీల్, ఆమని, కేదార్ శంకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ తిరుమల ప్రొడక్షన్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ గీతాఆర్ట్స్ 2 తెరకెక్కిస్తోంది. ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్న ఈ చిత్రానికిఅల్లు అరవింద్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 4న విడుదల కానున్నట్టు సమాచారం.

## కీర్తి సురేశ్‌కు అచ్చిరావడం లేదా !



'మహానటి' విడుదల అయి నాలుగేళ్లు అవుతున్నా కీర్తి సురేష్ ని ఇంకా మహానటి సినిమాతోనే పిలుస్తూ వుంటారు. ఆ తరువాత కీర్తి సురేష్ సినిమాలు చాల విడుదల అయ్యాయి కానీ, ఏ సినిమా కూడా 'మహానటి' అంత ప్రభావాన్ని చూపించలేక పోయాయి. ఆ 'మహానటి' సినిమా ప్రభావం అంత వుంది అన్నమాట. ఆ తరువాత చాల సినిమాలు కీర్తి సురేష్ ని ప్రధానంగా చేసుకొని వచ్చాయి, కానీ ఒక్కటీ కూడా సరిగ్గా ఆడలేదు. ఈ సంవత్సరం మహేష్ బాబు (ఓజీర\బర ఃజీశిబీ) తో వచ్చిన 'సర్కారు వారి పాట' (కూడా అనుకున్నంత విజయం సాధించలేదు కానీ, కీర్తి సురేష్ కి మంచి పేరు తీసుకు వచ్చింది. కీర్తి సురేష్ కొత్త లుక్ చూస్తే షాక్ అవుతారుమహానటి సినిమా తరువాత, కీర్తి సురేష్ కి కొంచెం అలంటి పాత్రలే వచ్చాయి. అయితే కీర్తి సురేష్ తాను గ్లామర్ పాత్రలు కూడా బాగా చేస్తానని కూడా నిరూపించు కోవడానికి, చాల బరువు తగ్గి, మనిషి చాల అందంగా తయారయింది. ఆ ఫోటోస్ ఆమె సాంఘీక మాధ్యమాల్లో విడుదల చేసింది. జాతీయ అవార్డు అందుకున్న ఈ నటి ఇప్పుడు మంచి కమర్షియల్ సినిమా చెయ్యడానికి చూస్తోంది కీర్తి సురేష్ కొత్త లుక్ చూస్తే షాక్ అవుతారు. తెలుగులో చిరంజీవి తో 'భోళా శంకర్' అనే సినిమాలో నటిస్తోంది. కానీ ఇందులో చిరంజీవి కి వ్యతిరేకంగా కథానాయికగా కాకుండా, చిరంజీవి కి చెల్లిగా నటిస్తోంది. ఇంతకు ముందు రజనీకాంత్ తో కూడా ఇలానే చెల్లిగా 'అన్నాత్తే ' అనే సినిమాలో నటించింది కానీ, ఆ సినిమా అంతలా ఆడలేదు. చెల్లి పాత్రలు ఆమెకి ఆచ్చి రాలేదు ఏమో

## వసూళ్లలో దూసుకెళ్తున్న పొన్నియన్ సెల్వన్-1



మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్టులో ఒకటైన పొన్నియన్ సెల్వన్-1 భారీ అంచనాల మధ్య విడుదలై..మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. పాన్ ఇండియా సినిమా లవర్స్ ను ఆకట్టుకుంటూ నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమా ఖాతాలో కొత్త రికార్డు నమోదైంది. తాజా నివేదికల ప్రకారం పొన్నియన్ సెల్వన్-1 యూఎస్‌ఏలో రజనీకాంత్ నటించిన 2.0 చిత్రం లైఫ్ టైం కలెక్షన్లను అధిగమించింది. సెప్టెంబర్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం శ్రీ5.55 మిలియన్ డాలర్లు (రూ.40 కోట్లపైన)వసూళ్లు చేసి యూఎస్‌ఏలో ఆల్‌టైమ్ నంబర్ వన్ తమిళ సినిమాగా నిలిచింది. అయితే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఈ చిత్రానికి మొదటి నుంచి ఆశించిన స్థాయిలో ఆదరణ కరువైంది. పొన్నియన్ సెల్వన్-1 ఇప్పటికే తమిళ సినిమా చరిత్రలోనే అత్యధిక ఓపెనింగ్స్ రాబట్టిన సినిమాగా నిలిచి అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుంది. భారీ మల్టీస్టారర్‌గా వచ్చిన ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదలైంది. ఈ చిత్రంలో విక్రమ్, నాజర్, శరత్‌కుమార్, జయరామ్, విక్రమ్ ప్రభు, కార్తీ, జయం రవి, పార్థిబన్, ప్రకాశ్ రాజ్, శోభితా ధూళిపాళ, ఐశ్వర్యా రాయ్, త్రిష కీలక పాత్రలు పోషించారు. మద్రాస్ టాకీస్, లైకా ప్రొడక్షన్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాయి.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in